## శ్రీ గురుచరణకమలేభ్యో నమః

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర - 30-03-2025

## యుగాది /ఉగాది / చైత్ర నవరాత్రి సాధన – 30-03-2025 నుండి 06-04-2025

## త్రిపుర సుందరీ సాధన / శ్రీ యంత్ర సాధన

చైత్ర నవరాత్రులలో సాధకుడు లేదా సాధికలు స్నానాది కార్యక్రమాల నుండి నివృత్తులై, ఎదురుగా గురు చిత్రపటాన్నిఉంచి పంచోపచార పూజ చేసి, గురు మంత్రాన్ని జపించి, ఈ క్రింది సాధన ప్రారంభించాలి.

**మంత్రం**: || ఓం ఐం హ్రీం శ్రీం త్రిపురసుందర్యై నమః ||

**జప సంఖ్య:** 11 మాలలు

**సామగ్రి:** తామర గింజల మాల (కమల బీజ మాల), శ్రీ యంత్రం / త్రిపుర సుందరీ యంత్రం

- ఈ సాధన ఒకటి లేదా రెండు లేదా నవరాత్రి అన్ని రోజులు చేయవచ్చు.
- తామర గింజల మాలతో 11 మాలల జపం చేయాలి.
- ఎటువంటి యంత్రము అవసరం లేదు, అయితే ఒకవేళ ఇంట్లో శ్రీ యంత్రం లేదా త్రిపుర సుందరీ యంత్రం ఉంటే దానికి పూజ చేసి, జపం చేయాలి.
- పసుపు రంగు లేదా ఏదైనా ఉతికిన వస్త్రాలను ధరించవచ్చు.
- ఒకవేళ ఏదైనా బలమైన కోరిక ఉంటే దానిని యంత్రం ముందు లేదా మీ మనసులో ఆ కోరిక నెరవేరాలని సంకల్పం చేయాలి.
- నవరాత్రి అన్ని రోజులు జపం చేయడం వల్ల సంపూర్ణత లభిస్తుంది.

**********